
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం, నవంబరు 27 2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# కార్పొరేషన్‌లో.. కాక పుట్టిస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ వివాదం...!

- కాలం ముగిసిన సభ్యులతో మళ్ళీ సమావేశం
- కొత్త స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటులో అలసత్వం
- రూ. 200 కోట్ల అనుమతుల కోసమే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం..?
- మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955లో 93వ పేరా ఏం చెబుతోంది..?



మున్సిపల్ కార్పొరేషనుల చట్టము - 1955
కమిటీలు
(COMMITTEES)
93) స్థాయీ సంఘము యొక్క ఏర్పాటు :
(CONSTITUTION OF THE STANDING COMMITTEE) :
1) (ఎ) ఒక కార్పొరేషను కొరకు, ఒక స్థాయీ సంఘము, ... సభ్యులకు తక్కువ కాకుండ మరియు 15 మంది సభ్యులకు మించకుం... కార్పొరేషన్ చేత, దాని సభ్యుల నుండి ఎంపిక చేయబడిన వారితో, నిర్దేశించబ... ఈచట్టము క్రింద దానికి అప్పగించబడిన అధికారములను వినియోగి... మరియు పనులను నిర్వర్తించుటకు, ఏర్పాటు చేయబడును.
బి) సదరు స్థాయీ సంఘము (Standing committee) యొక్క ... కార్పొరేషనుచేత ఎంపిక చేయబడిన తేది నుండి, ఒక సంవత్సర కాలము, కొనసాగుతారు.
అయినను ఒక వ్యక్తి ఒక స్థాయీ సంఘము యొక్క సభ్యుడిగా ... అతడు ఒక కార్పొరేషను యొక్క సభ్యుడిగా ఉండుట ముగిసిపోయిన ... ముగిసిపోవును.
అయినను ఇంకను ,Andhra Pradesh Muncipal Laws(Second ... ment) Act 2008 యొక్క ప్రారంభములో, పదవిలో ఉన్న, స్థాయీ ... యొక్క సభ్యులు, వారి పదవీకాలము ముగిసిపోవు వరకు, పదవిలో కొనసా...
2) ఒక మేయరు లేదా అతని గైర్హాజరులో, కార్పొరేషను యొక్క ... మేయరు, స్థాయీ సంఘము యొక్క Ex-Officio ఛైర్‌పర్సన్‌గా వ్యవహరి...
అయినను, ఒక స్థాయీ సంఘము యొక్క ఛైర్‌పర్సన్‌గా పదవి... వ్యక్తి ఈ చట్టము యొక్క ప్రారంభములో అతని పదవీకాలము ముగియు... పదవిలో కొనసాగుతారు.
94-96: ఈ సెక్షనులు తొలగించబడినవి :
97) స్థాయీ సంఘము యొక్క కార్యవ్యవహారములను క్రమ బద్ధీ... నిబంధనలు :
(PROVISIONS REGULATING THE PROCEEDINGS OF THE ST... COMMITTEE) :
1) ఒక స్థాయీ సంఘము, కార్యక్రమముల నిర్వహణకు, ... కార్పొరేషను యొక్క ముఖ్య కార్యాలయములో, సమావేశము అవ్వవలెను ... సమయాను కాలముగా, అటువంటి సమావేశములకు సంబంధించి ... నిబంధనలను చేయవచ్చును మరియు, అది తగినదని భావించిన మున్సి...

మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని నిబంధన లను తుంగలో తొక్కి గడువు ముగిసిన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించేందుకు గుంటూరు నగర కార్పొరేషన్ కొత్త వివాదానికి తెర తీసింది. కొత్త మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయకుండా గడువు ముగిసిన స్టాండింగ్ కౌన్సిల్ తోనే సమావేశం నిర్వహించడం వెనుక ప్రస్తుత పాలకవర్గం స్వలాభం ఆశిస్తుందనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. గుంటూరు నగర పరిధిలో రూ.200 కోట్లతో చేపట్టనున్న పనుల అనుమతుల కోసమే ఈ జగన్నాటకానికి తెర తీసినట్లు తెలుస్తోంది. 1995 మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలో 93వ పేరాలో చెప్పిన విషయాన్ని అధికారులు కాలరాశారనే విమర్శలు కూడా వస్తున్నాయి. గడువు ముగిసిన సభ్యులతో స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయటంలో లో గుట్టు ఏంటని.ఈ చట్టం తెలిసిన పలువురు మేధావులు ముక్కున వేలేసుకుని పక్కున నవ్వుతున్నారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ శ్రీనివాసులు రూ.200. కోట్ల పనుల అనుమతులు తీసుకునేందుకు లోపాయికారిగా ఈ తంతు నడుపుతున్నారనే విమర్శ ఈ విషయంలో కాక రేపుతోంది . అవినీతి, అక్రమాల తో కంపు కొడుతున్న కార్పొరేషన్లో కొత్త వివాదానికి తెర లేవటం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఈ సమావేశం, ఎవరికోసం, ఎందుకోసం అంటూ అటు కార్పొరేషన్ లో అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు ఘాటుగా విమర్శిస్తున్నారు.....

వార్త 3 లో...

# మన రాజ్యాంగం ఎంతో గొప్పది

- ం రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభలో కలెక్టర్ వెల్లడి
- ం భిన్న మతాల సంస్కృతి మన రాజ్యాంగం



**గుంటూరు జిల్లా , నేటి దినపత్రిక, సూర్య బ్యూరో**

భారత దేశంలో అనేక వైవిద్యాలు గల భాషలు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికి అందరి ప్రాధాన్యతలను సంరక్షిస్తూ అందరు కలిసి, మెలసి సహజీవనాన్ని

మిగతా 3 లో...

# ఉపాధి పథకంలో గ్రామాభివృద్ధి మెండుగా జరగాలి

- కొత్త పనులను చేర్చాలి...
- గ్రామాల్లో అంతర్గత పనులకు అనుమతివ్వాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పవన్‌భేటీ



గుంటూరు జిల్లా , నేటి దినపత్రిక, సూర్య బ్యూరో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయిన పవన్ మంగళవారం శివరాజ్ సింగ్ చౌహాన్ లుతో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు."ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి 59 ప్రాజెక్టులను కేటాయించడం

మిగతా 6 లో...

# గార్డ్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.పీవీ సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ముసాయిదా కాపీలను డా.బి.ఆర్.అంబేత్కర్ ప్రభుత్వానికి అందజేసిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా వ్యవహరిస్తార న్నారు. దీన్నే జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటా రన్నారు. ఇందులో భాగంగా తెలుగు, ఇంగ్లీష్ భాషలలో రాజ్యాంగం పుస్తకాలను గార్డ్స్ సొసైటీ వారు గ్రంథాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయాన్ని కాపాడతామని యువ న్యాయవాదులు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (మాజీ ఏజిపి) దాసరి చిట్టి బాబు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజకుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, నలమాల దానయ్య, వడ్లన చంద్రం, జ్జెర్రిపోతుల బుల్లిబాబు యువ న్యాయవాదులు ఇనగంటి శివ నాగరాజు, గుంజి శివరామ కృష్ణ జనవిజ్ఞాన వేదిక ప్రతిందులు టీ.ప్రతాపరెడ్డి, దార్ల బుజ్జిబాబు తదితరులున్నారు.

# సాయిబాబా మందిరంలో బహుళ ఏకాదశి పూజలు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టనంలోని నరసరావుపేట రోడ్డులో వున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో మంగళవారం కార్తీక మాసంలో
బహుళ ఏకాదశి మంగళవారం. సందర్భంగా బ్రహ్మశ్రీ రామడుగు రామకృష్ణ శాస్త్రి - ఋగ్వేద ఘనాపాఠీ-పవన్ కుమార్ శాస్త్రిచే ప్రత్యేక పూజాకార్యక్రమం జరిగింది. ఆలయ ట్రస్ట్ చైర్మన్ సీహెచ్ వి హెచ్ విజయ్ కుమార్, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. మహాశివునికి పంచామృత అభిషేకములు నిర్వహిం చారు. ధూప దీప నైవేద్యాలతో విశిష్ట అలంకరణతో మహారుద్రం, శివనామ అష్టోత్తర పూజ,పంచహారతులు స్వామివారికిసమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకంగా శివస్వాములు, అయ్యప్ప స్వాములు, భవాని స్వాములు భక్తులుకు స్వయముగా మహా శివలింగానికి అభిషేకం జరిపారు. భక్తుల గోత్రనామాలతో పూజ జరిపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ విజయకుమార్ మాట్లాడుతూ కార్తీక శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అన్నాభిషేకం, పంచామృత అభిషేక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



నూజెండ్ల మేజర్ న్యూస్:- భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు డిబేట్ నిర్వహించి విద్యార్థులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరాం రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, స్వచ్ఛభారత్ మండల రిపోర్ట్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, గురుకుల పాఠ శాల ఉపాధ్యాయులు నాగేంద్రం, ఉషారాణి పాల్గొన్నారు.

# డీలర్లకు, ఎం డి యు ఆపరేటర్లకు సమీక్ష సమావేశం

- తహసిల్దార్ జి.రమేష్ కుమార్




నూజెండ్ల మేజర్ న్యూస్:- మండల పరిషత్ కార్యాలయంలో డీలర్లకు,, ఎం డి యు ఆపరేటర్లకు తహసిల్దార్ జి.రమేష్ కుమార్ సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ డీలర్లు ఎండియు ఆపరేటర్లకు సరైన సమయంలో స్టాక్ అప్పచెపితే ఎండియూ ఆపరేటర్లు ఇన్ టైంలో లబ్ధిదారులకు డిస్ట్రిబ్యూషన్ చేస్తారు. లబ్ధిదారులు పొలాలు వెళ్లే టైం కాబట్టి ఎండియూ ఆపరేటర్లు ఉద యాన్నే, సాయంత్రం గాని పంపిణీ చేయాలని దిశా నిర్దేశం చేశారు.

# అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు...

## - సీఐ దేవర శ్రీనివాసరావు



వినుకొండ మేజర్ న్యూస్:-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు హెచ్చరించారు.నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపులు సమయపాలన పాటించాలని, ఏం ఆర్ పీ ధరలకు మద్యం విక్రయాలు నిర్వహించాలని సూచించారు.అధిక ధరలకు మద్యం అమ్మకాలు నిర్వహించిన, బెల్టు షాపులకు ఎవరైనా మద్యం సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇతర రాష్ట్రాల నుంచి ఏవరైనా మద్యం తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు ఏమైన సమాచారం తెలిసినా ఎక్సైజ్ సిబ్బంది కి అధికారులకు తెలియజేయాలని కోరారు.మండలంలోని చాట్రగడ్డపాడు లో మద్యం అమ్మకాలు అక్రమంగా నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ దేవర శ్రీనివాసరావు, ఎస్ఐ లు వినీలా, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ దిన వజ్రోత్సవ వేడుకలు





వినుకొండ మేజర్ న్యూస్ వినుకొండ పట్టణంలో విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ పుర ప్రజలను ఆకట్టుకున్నది భావి భారత పౌరులం రాజ్యాంగ రక్షకులం రాజ్యాంగాన్ని గౌరవిద్దాం రాజ్యాంగాన్ని ఆచరిద్దాం అంటూ విద్యార్థులు ర్యాలీ సురేష్ మాల్ రోడ్డు నుండి మొదలై పల్నాడు రోడ్డు శివయ్య స్తూపం సెంటర్ మీదుగా పెట్రోల్ బంకు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అలానే ర్యాలీ కొనసాగి నరసరావుపేట రోడ్డు నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ర్యాలీ ముందుకు సాగింది అనంతరం సురేష్ మహల్ రోడ్డు కోర్టు వద్ద రాజ్యాంగ పీఠికను అమలు చేస్తామని బహిరం గంగా ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమం మొత్తం రాజ్యాంగ ప్రచార వేదిక కన్వీనర్ జుజ్జూరి ఐరామ్మూర్తి స్థానిక న్యాయవాదులు పీజే లూకా విజయ్ దుగ్గిపోగు సామాజిక కార్యకర్త సుధాకర్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు నాయకులు వీ రమాచారి రామయ్య అమరతపూడి ఎస్ రవికుమార్ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీకి నాయకత్వం వహించారు అనంతరం వినుకొండ గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో మరియు గీతం బ్లూమ్స్ పాఠశాలల్లో సభలో నిర్వహించి రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని మరియు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

# కార్పొరేషన్‌లో 'కాక' పుట్టిస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ వివాదం..!

గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్

గుంటూరు నగరపాలక సంస్థ మరోసారి వివాదానికి నిలయమైంది. నిత్యం అవినీతి అక్రమాలతో అట్టుడికి పోతున్న ఈ సంస్థలో కొత్త వివాదానికి తెరలేచింది. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారంలో వచ్చిన ఓ రాజకీయ పార్టీ ఒత్తిడిలో కారణంగానే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పక్ష నేతలు అధికారులపై తీవ్రంగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేసి రూ.200.కోట్ల కు అనుమతులు తీసుకోవాలనే ఆలోచనతో నగరపాలక సంస్థ మేయర్ కావటి శివ నాగ మనోహర నాయుడు, కమిషనర్ పులి శ్రీనివాసులు సమావేశం ఏర్పాటు చేస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. ఈ సమావేశం ఎవరి కోసం..? ఎందుకోసం..? అనే మీమాంస అధికార పక్షంలోని ప్రజా ప్రతినిధులను ప్రతిపక్షంలోని ప్రజా ప్రతినిధులను ఆలోచింప చేస్తోంది. గుంటూరు నగరపాలక సంస్థలో తేదీ 11:8:23న స్టాండింగ్ కౌన్సిల్ కోసం ఎన్నిక నిర్వహించబడింది. ఈ ఎన్నికలలో "ఇనాన మస్ "గా పాప తోటి అంబేద్కర్ , కాంట్ర గుంట గురవయ్య, శ్యామల వెంకట రమణాదేవి, అబీబ్ భాష, మల్లీ పోయిన శ్రీవల్లి, సంకూరు శ్రీనివాసరావులు సభ్యునిగా ఎన్నికగాక నగరపాలక సంస్థ మేయర్ చైర్మన్గా కొనసాగు తున్నారు. వీరి పదవి కాలం 10:8:24 నాటికి ముగిసిపోయినప్పటికీ ఇప్పటివరకు కొత్త కమిటీని ఎంపిక చేయడంలో అధికారులు, పాలకవర్గం సభ్యులు అలసత్వం వహిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆక్ట్ 1955 ప్రకారము కమిటీల ఏర్పాటు అనే అంశంలో ఉదహరించబడిన 93వ కాలములో ఒకటవ పేరా మొత్తం దీని గురించి చాలా స్పష్టంగా వివరించబడినది. ఒకటవ కాలము రెండవ పేరాలో ఒక సంవత్సరం మాత్రమే స్థాయి సంఘం సభ్యులు పదవిలో కొనసాగుతారనే అంశము రాయబడి ఉన్నది. కొత్తగా ప్రభుత్వం ఇంకేమైనా ఏమైన్ మెంట్స్ తెచ్చి ఉంటే ఆ చట్టములోని లొసుగులను కూడా వినియోగించుకుని అధికారులు కొత్త కమిటీ ఏర్పాటుకు తాత్సారం చేసే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

**సమావేశం ఎవరికోసం..? ఎందుకోసం..?**

అత్యవసరంగా నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సమావేశం ఎవరి కోసం ఎందుకోసం చేస్తున్నారంటూ అస్మదీయులు ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు కరువయ్యారు. వాస్తవానికి మూడు నెలల కాలానికి ఒక మారు సాధారణ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ మూడు నెలల సమయం ముగిసే పరిస్థితి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కమిషనర్ కు, మేయర్ కు మనసు ఒప్పుకోలేదు. ఇదిలా ఉంటే 10:8: 2024 నే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం గడువు ముగిసినప్పటికీ కొత్తగా స్టాండింగ్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడానికి వీరికి మనసు రాలేదు. అదేవిధంగా నగరపాలక సంస్థలో పరిధిలో ప్రజల ప్రయోజనార్థం సాధారణంగానే శానిటేషన్ కమిటీ పట్టణ ప్రాణిహిక విభాగం కమిటీ పట్టణ ఇమ్యూనిటేషన్ కమిటీ ఇలా పలు రకాల కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ నగరపాలక సంస్థ మేయర్ కావాలని ఆ కమిటీలను ఏర్పాటు చేయకుండా కాలయాపన చేశారన్న విమర్శలు లేకపోలేదు. ప్రస్తుతం నగరమల సంస్థ కమిషనర్ గా ఐఏఎస్ అధికారి పులి శ్రీనివాసులు ఉన్నప్పటికీ కాలం తేదీన కమిటీ తోనే సుమారు రూ.200 కోట్లకు అనుమతులు పొందా లని చూడడం వెనుక ఎటువంటి రాజకీయం దాకుందానని అందరూ అనుమానపు చూపులతో అధికారులను, ప్రజాప్రతి నిధులను ప్రశ్నిస్తున్నారు. గట్టిగా ప్రశ్నించ దానికి కార్పొరేటర్ల సైతం భయపడుతుండగా , ఇటువంటి సమస్యలు ఎలా సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే సామాజిక కార్యకర్తల నోళ్లు మూగబోయాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెడితే అరెస్టు చేస్తాం అనే నినాదాన్ని పెద్ద ఎత్తున ప్రచారం తీసుకురా వడంతో పాటు అరెస్టు కూడా చేయడమే ఇందుకు కారణం. ఎట్టి పరిస్థితిలో బుధవారం జరిగే సమావేశంలో చేయబోయే తీర్మానంలో సుమారు 200 కోట్ల రూపాయలు నిధులను వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కేటాయించనున్నారు. మరో మూడు నెలల కాలం తర్వాత మేయర్ సీటును మార్చవచ్చు అనే ఊహాగానాలు ఉన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలోని కొందరి సహకారంతో మీరే కావాలని ఈ సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేయించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తం నిధులను ఆగిపోయిన పనులకు కొంత, వారి అనుయాయులకు మరికొంత కేటాయించి చివరి దశలో లబ్ధి పొందాలని మేయర్ ఆలోచనగా ఉండటట్లుగా తెలుస్తోంది. ఇదే నిజమైతే మరో మూడు మాసాల తర్వాత జరగబోయే అవిశ్వాస తీర్మానంలో ఇప్పుడు కేటాయించే నిధుల వినియోగంపై పునఃపరిశీలన జరిపే అవకాశం ఉందని టిడిపి కార్పొరేటర్లు పేర్కొంటున్నారు.

**స్టాండింగ్ కమిటీ ఏర్పాటు పై మేయర్ భయపడుతున్నారా..?**

స్టాండింగ్ కమిటీ పదవి కాలం పూర్తయినప్పటికీ కొత్త కమిటీ ఏర్పాటుకు మేయర్ వెనకాడు తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త కమిటీ ఏర్పాటు చేస్తే సంఖ్యా బలం కారణంగా తెలుగుదేశం పార్టీ సభ్యులకు కూడా ఒకటి లేదా ఇద్దరు సభ్యులను కొత్తగా ఏర్పాటు చేయబోయే స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించాల్సి ఉంటుంది. అదే జరిగితే గుంటూరు నగరపాలక సంస్థల్లో అత్యధిక మెజారిటీ కలిగిన ప్రతిపక్షం సభ్యులు చేయబోయే అన్ని కార్యక్రమాలు బయట బహిర్గతం అవుతాయని విమర్శలకు గురికావాల్సి వస్తుందని మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లుగా తెలిసింది. కొత్త కమిటీ ఏర్పాటు చేయకుండా చట్టంలోని లొసుగులను అడ్డుపెట్టుకొని తను ఉన్నంత వరకు ఇదే కమిటీని కొనసాగించాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది.

**ఇప్పట్లో కౌన్సిల్ సమావేశం లేనట్లేనా మేయర్ సాబ్ ..?**

నగరపాలక సంస్థ నిబంధన మేరకు కనీసం మూడు నెలలకు ఒక మారు నగరపాలక సంస్థలో కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించి అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ ప్రణాలకు సిద్ధం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చట్టం చెబుతోంది. ఆ మేరకు అందరికీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం1955 యాక్టుపై అవగాహన పెంచుకునేలా కార్పొరేటర్ లు అందరికీ తొలినాళ్లలోనే పుస్తకాలను కూడా అందజేశారు. నాటి రోజుల్లో బాగానే ఉన్నప్పటికీ ప్రస్తుతం కార్పొరేషన్ లో ప్రతిపక్షంగా ఉండి రాష్ట్రంలో అధికారంలో ఉన్న అధికార పార్టీ బలం పుంజుకోవడంతో ఇకనుండి జరిగే ప్రతి సమావేశంలోనూ వైసిపి నాయకుల అవినీతి అక్రమాలపై ధ్వజమెత్త అవకాశం ఉందందునా సమావేశం నిర్వహించడం లేదని తెలుస్తోంది. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య కమలాటల నేపథ్యంలో నగర పౌరులు అభివృద్ధికి నోచుకోక నష్టపోయే ప్రమాదం ఉన్నందున చట్టానికి లోబడి కొత్త గుడి ఏర్పాటు చేయడం గాని కౌన్సిల్ సమావేశం సకాలంలో నిర్వహించడం కానీ చేస్తే గుంటూరు ఆ సంస్థ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని మేధావులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అవిశ్వాస తీర్మానం వచ్చేవరకు ప్రస్తుతం మేయర్గా ఉన్న వ్యక్తి కొనసాగి అవకాశం ఉన్నందున పార్టీల మధ్య ఉన్న కుమ్ములాటలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

# మన రాజ్యాంగం ఎంతో గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

గడిపేందుకు దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని 75 సంవత్సరాల క్రితం నవంబర్ 26 తేది ఆమోదించుకోవడం గొప్ప పరిణామం అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని విసి సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ్ పూల మాలలు వేసి ఘంగంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి షేక్.ఖాజావలి కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత భారత రాజ్యాంగం ప్రవేశికను చదివించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26వ తేదిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకోవడం జరిగింది అన్నారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి 2సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదన్నారు. సమాజంలో అనేక వైరుధ్యాలు ఉన్నప్పటికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలత అందరికి అనుసరణీ యంగా ఉందన్నారు. అందరు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగంలో పొందుపరచిన అంశాల మేరకు బాధ్యతలను నిర్వర్తి%శీ%చాల్సి వుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రాజ్యాంగం పట్ల మరింత బాధ్యత వుందని తెలుపుతూ ప్రభుత్వం ప్రజలకు కల్పించే సౌకర్యాలను సజావుగా అందించాల్సి వుంటుందన్నారు. రాజ్యాంగాన్ని ప్రతిరోజు గుర్తు చేసుకుంటూ రాజ్యాంగానికి తమ వంతు న్యాయాన్ని చేస్తున్నామా అని మననం చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించుకున్న భారత రాజ్యాంగంలో ఒక ప్రత్యేకత వుందన్నారు. అమెరికా, బ్రిటన్ వంటి ప్రజా స్వామ్య దేశాలలో ఓటు హక్కును క్రమేపీ సమాజంలో అందరికి అందిందని, అయితే భారత రాజ్యాంగం ఏర్పడినప్పటి నుండి ఎలాంటి తారతమ్యం లేకుండా, అందరికి ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆచార్య ఎన్జి రంగా పాత్ర ఉండటం, ఆయన గుంటూరు జిల్లా వాసిగా ఉండటం గర్వంగా వుందన్నారు. అందరు రాజ్యాంగాన్ని పాటిస్తూ హక్కులతో పాటు బాధ్యతను నిర్వర్తించాల్సి వుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం మరొక మెట్టు ముందుండి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది అన్నారు. తెనాలి సబ్-కలెక్టర్ సంజనా సింహ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్ప రాజ్యాంగమన్నారు. భారత రాజ్యాంగం అసమానతలు లేని సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం వెల్లివిరయడానికి సంకల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 21 అందరు సమానం అని వివరిస్తుందన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి షేక్.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, డిడి సోషల్ వెల్ఫేర్ మధుసూదన్ రావు, ఎంప్లాయిమెంట్ అధికారి దుర్గా భవాని, డిఆర్‌డిఏ పిడి విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్ర రావు, కలెక్టరేట్ లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఓంకార్, రాజకీయ పార్టీ ప్రతినిదులు శివరామయ్య, డా. సేవ కుమార్, చిరతన గాండ్ల వాసు, కుమార్ గౌడ్, కృష్ణ కాంత్, బిల్లా సునీల్, వెంకట రమణ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెద్దవరంలో 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



నూజెండ్ల మేజర్ న్యూస్ :- మండలం పెద్దవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి తదుపరి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హెచ్ఎం నాగేశ్వరరావు రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతను వివరించి కార్యక్రమంలో పాల్గొన్న అందరిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పిల్లలకు నిర్వహించిన డ్రాయింగ్ మరియు ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్కి పూలమాలవేసిన మూల వెంకటేశ్వర్ రెడ్డి



వినుకొండ మేజర్ న్యూస్ :రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యంగా వజ్రోత్సవాలను మండల ప్రజాపరిషత్ , వినుకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అభివృద్ధి అధికారి మూల వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది, తదుపరి రాజ్యాంగ ఔన్నత్యం, ప్రాథమిక హక్కులు, విధులు పై చర్చించారు, సదరు చర్చలో జిల్లా అభివృద్ధి అధికారి మూల వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత్ రాజ్యాంగం మహోన్నతమైన దని అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ స్వేచ్ఛ, సమానత్వాలకి పట్టం కట్టినదని సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి పెద్దపీట వేసినదని ప్రశంసించారు. పౌరులందరు ప్రాథమిక హక్కుల మీద అవగాహన పెంచుకోవాలని ప్రాథమిక విధులను గురించి తెలుసుకుని వాటిని బాధ్యతతో నిర్వర్తించాలని కోరారు. రాజ్యాంగం పీఠిక ను ప్రమనాపూర్వకం గా చవిన అనంతరం ప్రజలకు ప్రాథమిక విధులపై అవగాహన కల్పించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి పుట్టారెడ్డి ఏవో రవి ఎం ఆర్ సి ప్రభాకర్ రావు వెంకటేశ్వరరావు వర్మ వెంకీ వినుకొండ మండల కార్యాలయం స్టాఫ్ పాల్గొని వాళ్ళు అర్పించారు.

# బాలాజీ నగర్ తండాలో పొలం పిలుస్తుంది

నకరికల్లు, మేజర్ న్యూస్ : ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. దేవదాసు మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేస్తున్నటువంటి వరి పొలాలు కోతకు సిద్ధంగా ఉన్నటువంటి వరి పొలాలు వెంటనే కంబైన్డ్ హార్వెస్టర్ చే వరిపంట కోత చేయించవలనని రైతులకు తెలియపరిచారు. అలాగే వారం నుండి పది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్నటువంటి పొలాల్లో నుండి నీటిని పొరకాలువలు ఏర్పాటు చేసుకొని బయటికి పంపించి వరి పొలాలను ఆరబెట్టాలని రైతులకు తెలియపరిచారు. ఖరీఫ్ 2024- 25 సంవత్సరానికి గాను ప్రభుత్వం వరి మద్దత ధర ఏగ్రేడ్ వరి రకానికి 1క్వింటాళ్లు 2320 /- రూపాయలు కాగా, 75 కేజీలు మద్దతు ధర 1740/- రూపాయలు మరియు సాధారణ వరి రకం మద్దతు ధర ఒక క్వింటాలు 2300/- రూపాయలు కాగా 75 కేజీలు వరి మద్దతు ధర 1725/- రూపాయలు అని రైతులకు తెలియపరిచారు. ఈ




కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అధికారి ప్రసన్నకుమార్ , గ్రామ వ్యవసాయ సహాయకులు సంధ్య రాణి, బాలాజీ నగర్ తండా గ్రామ సర్పంచ్ ఆర్. మునిసింగ్ నాయక్, గుండ్లపల్లి ఉప సర్పంచ్ జూపల్లి మోషే, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మనవరాలి జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు ప్రసాదం

వినుకొండ మేడ్ న్యూస్: వినుకొండ మార్కాపురం రోడ్డు అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు స్వామి మాలలు ధరించిన స్వాములకు సద్ది వితరణ చేశారు. తన మనవరాలు ప్రవీణ జన్మదిన సందర్భంగా వినుకొండ మార్కాపురం రోడ్లో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా తొలుత మనమరాలు పేరు మీదగా స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే... అనంతరం తను మనవరాలు జన్మదిన సందర్భంగా స్వాములకు ఏర్పాటుచేసిన సద్దిని విత్తరణ చేశారు. పూజల అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన దంపతులకు కుమార్తె అల్లుడికి ఆలయ చైర్మన్ గుడివాడ చిన్న గురునాథం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి



స్వాముల ఆలయ తరుపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధర్మం పై న్యాయం గెలిచింది

**గుంటూరు, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయం లో మంగళవారం విలేకరుల సమావేశం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు , దేశ ప్రజలకు అందరికీ 75వ జాతీయ వజ్రోత్సవ రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా శుభాకాంక్షలు. తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగానికి కట్టుబడి, రాజ్యాంగం కల్పించిన హక్కులకై పోరాడుతూ బాధ్యతలను నిర్వర్తిస్తూ జీవనం సాగిస్తున్న మన రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్ సూర్యనారాయణ పై గత ప్రభుత్వం పవిత్ర రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, హక్కుల సాధనకై ఉద్యోగ ఉపాధ్యాయ శ్రేయస్సుకై గళమెత్తిన ఏ ప్రభుత్వ పెద్దల, రాజ్యాంగేతర శక్తుల కంట్రోల్ లో లేని, హక్కుల సాధనే ఊపిరిగా, అధర్మంపై పోరాటమే మార్గంగా పయనించిన మన ప్రియతమ నాయకులు కామ్రేడ్ కెఆర్ సూర్య నారాయణ గారిని, మనందరి గొంతు నొక్కే కార్యక్రమంలో భాగంగా అక్రమ కేసులు బనాయించి వేధించిన విషయం విదితమే. కానీ , పోరాడడం తప్ప రాజకీయ నాయకుల కంట్రోల్ లో ఉండడం, భజన చేయడం తెలియని మన నాయకుడు కె ఆర్ సూర్య నారాయణ ఇదే పవిత్ర రాజ్యాంగం కల్పించిన రక్షణతో, సుప్రీమ్ కోర్టు రక్షణ పొంది, అనేక కష్టనష్టాలు ఎదుర్కొని కూడా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కాలంలో మరెవరికి సాధ్యం కానీ విధంగా చట్టానికి , ధర్మానికి లోబడి ఉద్యోగ ఉపాధ్యాయులను చైతన్య పరిచారు.గత ప్రభుత్వం మన నాయకుడిపై అధర్మంగా పెట్టిన అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా బయట పడినారని తెలుపుటకు మిక్కిలి సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా కేసులను త్వరితగతిన విచారణ జరుగుటకు చొరవ చూపిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి.నారా లోకేష్ కి ధన్యవాలు తెలిపారు.

## ఘనంగా75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వినుకొండ, మేజర్ న్యూస్ వినుకొండ స్థానిక నరసరావుపేట రోడ్డు లో గల మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన గురుకుల బాలుర పాఠశాల నందు గురువారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అన్ని రంగాలలో, ప్రగతి పథంలో, అభివృద్ధిలో, సుస్థిరమైన పునాది కల్పించిన భారత్ రాజ్యాంగం 75వ వసంతంలో అడుగుపెట్టేందుకు చారిత్రకమైన





ఘట్టాన్ని దేశవ్యాప్తంగా. వాడవాడలా, వేడుకగా జరుపుకోవాలని. కుల, మత, జాతి, వివక్ష వర్ణ భేదం లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే భారత రాజ్యాంగ లక్ష్యమని భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని కొనియాడుతూ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు. ఏ.టి.పి. రాధా, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై సమీక్ష సమావేశం



వినుకొండ మేజర్ న్యూస్: పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవుతాలు పడితే సహించేది లేదని ఏం సిద్ధా లింగమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశం మందిరం నందు జరిగిన ఉపాధి హామీ పథకంపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల క్లస్టర్ల సిబ్బంది పాల్గొనగా వారికి తగు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ .యం.సిద్ధ లింగమూర్తి, వినుకొండ క్లస్టర్ ఏపీడి బుసిరెడ్డి, వినుకొండ ఎంపీడీవో పుట్టరెడ్డి,శావల్యపురం ఎంపీడీవో సీతారామయ్య ,ప్లాంటేషన్ మేనేజర్ శిరీష, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన



పెదకాకాని, మేజర్ న్యూస్:- పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళ వారం కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా దాతల సహకారంతో శ్రీ మల్లేశ్వర స్వామి వారికి లక్ష బిల్వా ర్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ఉప కమిషనర్ కేబి. శ్రీనివాసరావు తెలిపాడు తొలుత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని దేవస్థానం స్థానాచార్యులు పొత్తూరు సాంబశివరావు, ప్రధాన అర్చకులు పొత్తూరు లక్ష్మీనారాయణ వరప్రసాద్ ఆధ్వర్యంలో దేవస్థాన వేద పండితులు, అర్చక స్వాములచే నిర్వహించారని తెలిపారు.

# అట్టహాసంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

### క్రీడల్లో పోటీ తత్వం కంటే క్రీడా స్ఫూర్తి అవసరం విసి ఆచార్య గంగాధరరావు



ఏ ఎన్ యు/పెదకాకాని, మేజర్ న్యూస్:-క్రీడల్లో పోటీ తత్వం కంటే క్రీడ స్ఫూర్తి ఎంతో గొప్పదని ఏఎన్యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో సౌత్- వెస్ట్ జోన్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మంగళవారం అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు దేశానికి పట్టుకొమ్మలని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు ఉన్న ప్రాధాన్యత మరే రంగంలో కూడా ఉండదని సూచించారు . అయితే క్రీడాకారులు దేశ భవిష్యత్తును, వ్యక్తిగత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాణించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలన్నారు. వారిలో ఉన్న నిరంతర శ్రమ వారిని విజేతలుగా నిలుపుతుందని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తుందని సూచించారు. ఇటువంటి ఆహ్లాదకర వాతావరణంలో క్రీడలను ఆస్వాదిస్తూ క్రీడాకారులు మంచి ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. రెక్టర్ ఆచార్య కే రత్న షీలా మణి మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ,శారీరక దృఢత్వంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ క్రీడలకు యూనివర్సిటీ ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. మహిళలు వెయిట్ లిఫ్టింగ్ లో రాణించటం అనేది గొప్ప విషయమని పేర్కొన్నారు. వారిని ప్రోత్సహిస్తున్న వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా అనుకున్న లక్ష్యాలు సాధించాలని సూచించారు. క్రీడల నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు ద్వారా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు లభిస్తాయి అన్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ క్రీడల్లో ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రతిభ ఉన్న వారికే పతకాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. క్రీడా పోటీల సమయంలో అన్ని మౌలిక సదుపాయాలు క్రీడాకారులకు, టెక్నికల్ అఫీషియల్స్ కు టీం మేనేజర్లకు కల్పించామని పాల్ కుమార్ సూచించారు. ఏ సందేహాలు ఉన్న వసతుల్లో లోపాలున్న తమను సంప్రదించాలని ఆయన కోరారు. అనంతరం తొలి రోజు పోటీలలో పతకాలు సాధించిన మహిళ వెయిట్ లిఫ్టర్లకు మెడల్స్ ను అందజేశారు. ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య టెక్నికల్ కమిటీకి చీఫ్ గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. జాన్సన్, అధ్యాపకులు డాక్టర్ యిన్నయ్య, డాక్టర్ రామ్మోహన్రావు, డాక్టర్ డి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్

గురజాల మేజర్ న్యూస్ నవంబర్ 26

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి ఓరియంటేషన్ ప్రోగ్రామ్ని నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. భూ సంబంధిత విషయాలలో అవకతవ కలు పాల్పడవద్దని, రికార్డులు తారు మారు చేయడం వంటివి చేయవద్దని తెలియక తప్పు చేసినట్లయితే దానిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్జీదారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. రెవిన్యూ సంబంధిత విషయాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణాన్ని నిరోధించేలా చర్యలు చేపట్టాలన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకే చెందే విధంగా చూడాల న్నారు. గురజాల డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నాయని పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా ఉంటుందని అన్నారు.ఏ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. డివిజన్ పరిధిలో పర్యాటక అభివృద్ధికి అవ కాశం కలదని గుత్తికొండ బిలం, ధైదా వంటి క్షేత్రాలను పర్యాటక అభివృద్ధి దిశగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలలో నమ్మకం ఉన్నదని ఆ నమ్మకాన్ని మరింత మెరుగుపరిచేలా పనులు చేయాలన్నారు. అనంతరం భారత రాజ్యాంగ డ్రాఫ్ట్ ఆమోదించిన రోజు అయిన ప్రతి సంవత్సరం నిర్వహించే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండాలి

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కనిగిరి విశ్వ నాదం

దాచేపల్లి, మేజర్ న్యూస్ దాచేపల్లి లో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మొదటిగా గోపూజ చేశారు. అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతంలో ఆర్యవైశ్య సోదరులు పీటలు మీద కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కనిగిరి విశ్వనాథం మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండాలని అప్పుడే మనవారికి ఏదైనా సమస్య వస్తే అందరం నిలబడి పోరాడాలని వారికి సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి గురుమూర్తి,గరినే పుల్లారావు మండెం రామారావు, ఆతుకూరి సుబ్బారావు, మారం సుబ్బారావు, పోలా శ్రీనివాసరావు కొత్త గోపి, కొత్త నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# సమాజ అభివృద్ధికి పత్రికల పాత్ర ఉండాలి



ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్:-నేడు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో మీడియా రంగం ఎంత అభివృద్ధి చెందినా కూడా పత్రికల ద్వారానే సమాజ అభివృద్ధి కి అవకాశం ఉంటుందని ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పత్రికలు విలువలు అనే అంశంపై లెక్చర్ జరిగింది. ఈ కార్యక్రమానికి సందేశకులుగా పాల్గొన్నారు. పత్రిక రచన ఆధారంగా పుస్తకాలు రావాలని పేర్కొన్నారు. పుస్తకానికి దీర్ఘకాలిక లక్ష్యం ఉండాలని ఆయన సూచిం చారు. ప్రసారమాధ్యమాలు ద్వారా స్వాతంత్ర పోరాటం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. నాటి రోజుల్లో విలువలు, విశ్వసనీయత, వాస్తవికత వంటి వాటికీ పత్రికలు ప్రాధాన్యత ఇచ్చాయని, నేడు అటువంటి పత్రికల విలువలు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. నేడు సాంకేతికత ద్వారా సెన్సేషన్ అనేది ప్రాధాన్యతగా మారిం దన్నారు. అయితే సెన్సేషన్ అనే పదానికి ప్రాధాన్యతను గుర్తించాలని సూచించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు పత్రికలు మూడు దశాబ్దాలు నాటి పత్రికలకు ఆర్థిక సహాయం తక్కువగా ఉండేయని నేడు బడ్జెట్ తో పాటు సాంకేతికత ఉండగా విలువలు మాత్రం దూరంగా ఉన్నాయనే వాదన వినిపిస్తుందని పేర్కొన్నారు. టెలివిజన్ వచ్చిన తర్వాత న్యూస్ అందించే విలేకరి కి బదులు మార్పులు చేర్పులు అధికంగా ఉన్నాయన్నారు. కాగా సమకాలీన పరిస్థితుల్లో సోషల్ మీడియా అధిక ప్రాధాన్యత పోషిస్తుందని పేర్కొన్నారు. తద్వారా మీడియా రంగంలో నియంత్రణ లేదనే భావన నెలకొందని పేర్కొన్నారు. జర్నలిజంలో ప్రొఫెషన్ కి అకడమిక్ కు చాలా తేడాలు ఉంటాయని పేర్కొన్నారు. నేడు ఎక్కువ శాతం విలేకరులు స్వయం ప్రకటిత మేధావులుగా వెలుగొందుతున్నారని వివరించారు. మీడియా రంగంలో వ్యాపారాత్మక ధోరణి కూడా ప్రాధాన్యతను పొందుతొందని వివరించారు. నేటితరం జర్నలిస్టులు విలువలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కే. జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి కార్యక్రమాల ద్వారా జర్నలిజంలో నైతిక విలువలు పెంపొందించుకునే అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె .మధు బాబు, అతిథి అధ్యపకులు డాక్టర్ ఎం. మాణిక్యరావులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ ను ఘనంగా సన్మానించారు.

# ఉపాధి పథకంలో గ్రామాభివృద్ధి మెండుగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నాము.

## ♦గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

గ్రామీణ రోడ్లను ఆధునీకరించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు, నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు వేయాలని గుర్తిస్తే, దానిలో పీఎం గ్రామీణ సడక్ యోజన కింద 413 రోడ్లు నిర్మాణానికి మాత్రమే అనుమతి లభించింది. 2,230 గ్రామాలకు ఇంకా అనుసంధాన రోడ్లు వేయాల్సి ఉంది. గ్రామీణ సడక్ యోజన - 4 కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. ముఖ్యంగా పాఠశాలలు, ఆస్పత్రులు, మార్కెట్లు, పరిపాలన భవనాలకు వెళ్లే అధ్వాన రోడ్లను బాగు చేసుకునేందుకు కేంద్రం చొరవ చూపాలి. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలి" అని కోరారు.

# చిలువూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోనీ చిలువూరు గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ను పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నంద.0 అబద్దయ్య ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రమును ఖరీఫ్ సీజన్ 20 24 సంబంధించి చిలువూరులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దుగ్గిరాల మండల ఇన్చార్జి ఎంపీపీ షేక్ జబీన్, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ తమ్మిశెట్టి జానకి దేవి, ఎమ్మార్వో ఐ .సునీత ,ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీ అనిత, యేళ్ల జయలక్ష్మి, టి. సీతారామయ్య ,పి. కృష్ణ ప్రసాద్, సర్పంచి చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ, రోజా రాణి ,మండల తెలుగు రైతు అధ్యక్షులు నందిపాటి జోగారావు ,తదితరులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి పి. శిరీష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యాన్ని రైతులందరూ అమ్ముకొన వలసినదిగా కోరారు. రైతు సోదరులు ఆర్ బి కే నందు ఆధార్ తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. పంట నమోదుకు ఈ కేవైసీ చేయించుకుని రైతులు తమ ధాన్యమును అమ్ముకొన వలసినదిగా పి శిరీష తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు. . రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**పల్నాడు జిల్లా క్రైం, బ్యూరో, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...భారత రాజ్యాంగాన్ని 26, నవంబర్ 1949 న రాజ్య సభ ఆమోదం తెలపడం జరిగిందని, తదుపరి 26 జనవరి, 1950 నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగబద్ధంగా నడవాలని ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర ముఖ్యమైనది సూచించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు, చట్టాలే ప్రజలకు శ్రీరామరక్ష అని వివరించారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమికహక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలి అని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సంతోష్, ఏ ఆర్ డీఎస్పీ గాంధీ రెడ్డి, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు రేంజ్ ఐజి, ఎస్పీ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం

గుంటూరు క్రైం బ్యూరో, మేజర్ న్యూస్

గుంటూరు నగరంలోని రేంజ్ ఐజి కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రూపశిల్పి డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఐజి తోపాటు సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం రాజ్యాంగం పట్ల గౌరవంగా మెసలు కొంటామని ప్రతిజ్ఞ చేశారు.

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించినారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ , ఆర్. ఐ సూర్య భాస్కరరావు, శివకృష్ణలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యమిస్తున్న లాయర్లు

## - డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్

దాచేపల్లి మేజర్ న్యూస్ దాచేపల్లి ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత కలిపిస్తూ భారత రాజ్యాంగం చట్టాల రూపకల్పనకు మార్గదర్శకంగా మారిన లాయర్లకు "నేషనల్ లా డే" శుభాకాంక్షలను డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 26న "రాజ్యాంగ దినోత్సవం" గా జరుపుకోవడం భారతదేశ రాజ్యాంగ చరిత్రలో చాలా ముఖ్యమైనదన్నారు.భారత ప్రభుత్వం 19 నవంబర్ 2015న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. 11 అక్టోబర్ 2015 న ముంబైలో బిఆర్ అంబేద్కర్ యొక్క సమానత్వ స్మారక విగ్రహానికి శంకుస్థాపన చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రకటన చేశారని చెప్పుకొచ్చారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి ఎంపిక చేయబడిన "లా డే" ను అందరూ గౌరవించాలని డాక్టర్ అశోక్ కుమార్ కోరారు.



# ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం

# భారతదేశం రాజ్యాంగం



**గుంటూరు మేజర్ న్యూస్:**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గుంటూరు చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసీం మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా మనమందరము భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగం రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి దేశంలోని అన్ని సామాజిక వర్గాల, జాతుల, సాంప్రదాయాల వారికి అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం లాంటి ప్రత్యేకతలతో మన రాజ్యాంగం విలసిల్లుతుందని ఎంతో ఉన్నతమైనదని అన్నారు. నేటినుండి భారతదేశ పౌరులమైన మనం మన రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడం ఒక విధిగా ఆచరించాలని తద్వారా సమాజంలో హింస లైంగిక దాడులు మత ద్వేషాలు పూర్తిగా తగ్గుతాయని అన్నారు. విద్యార్థులందరూ భారత రాజ్యాంగాన్ని చదివి దానికి అనుగుణంగా నడుచుకుంటూ భావిభారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు

# రికార్డ్ స్థాయిలో సభ్యత్వ నమోదు

గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ రికార్డ్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు తెలుగుదేశం పార్టీ స్థాపించి అధికారంలోకి తీసుకొచ్చిన ఎన్టీ రామారావు స్ఫూర్తితో పార్టీ సభ్యత్వ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందిగుంటూరు టు లక్ష్మీపురం లోని ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగామైనార్టీ నాయకులు షేక్ లాల్ వజీ ర ఆధ్వర్యంలో గత పది రోజుల నుంచి అప్పటికప్పుడు సభ్యత్వం కార్యక్రమం దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు వేలాదిమంది కార్యకర్తలుస్వచ్ఛందంగా వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకోవటం సంతోషించే విషయమని లాల్వజీర్ అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న లాల్వజీద్ కేంద్రమంత్రి పెమసాని అభినందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# భారత రాజ్యాంగ దినోత్సవం

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎంపీడీవో

మాచవరం మేజర్ న్యూస్
నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో, గ్రామ సచివాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరావు హాజరయ్యారు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అందరికీ సమన్యాయం జరుగుతుందని ఆయన అందరికీ ఆదర్శం అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని పాఠశాల విద్యార్థులకు వివరించారు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు వ్యాసరచన క్విజ్ పోటీలు పోటీలు చిత్రలేఖన పోటీలు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ యొక్క జీవితాన్ని నెమరు వేసుకుంటూ బాల్యం నుండి ఆయన పడిన కష్టాన్ని విద్యార్థులు వివరించారు అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. సచివాలయంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించామన్నారు. ఒక సంవత్సరం పాటు రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల మాజీ కన్వీనర్ ఎడ్లపల్లి రామారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు పుసులూరు రామయ్య, పంచాయతీ కార్యదర్శులు కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు ఎలిసెట్టి నాగేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఎస్ ఎస్ సురేష్ బాబు ఉపాధ్యాయులు వరప్రసాద్ శ్రీనివాసరావు వెంకటేశ్వరమ్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



# మహిళ భద్రతకు పోలీసులు అందిస్తున్న సేవలు అమూల్యం

## ●జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ● మహిళా... మీకోసం ప్రారంభం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని మహిళలకు పోలీసులు "మహిళా – మీకోసం" కార్యక్రమం ద్వారా అందించనున్న సేవలు అమూల్యమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కొనియాడారు.గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో "మీ సంరక్షణ మా సంకల్పం" అనే నినాదంతో "మహిళా... మీకోసం" అనే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం పోలీస్ క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ... గుంటూరు జిల్లా పోలీస్ తరపున మహిళల సంరక్షణ కోసం "మహిళా... మీకోసం" అనే కార్యక్రమాన్ని రూపొందించడం ఎంతో సంతోషంగా ఉన్నది. మహిళల సంరక్షణ కొరకు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో ప్రశంసనీయం. ఒక మహిళగా రాత్రి సమయంలో ఏదైనా ప్రయాణం చేయాలన్నప్పుడు కొన్నిసార్లు ఆలోచిస్తామని, ఆ సమయంలో ఎవరైనా మేమున్నాం అని భరోసా ఇస్తూ ముందుకు వస్తే మహిళగా మాకు ఎంతో ధైర్యంగా ఉంటుంది. అటువంటి భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా పోలీసులు చేపట్టినందుకు ధన్యవాదాలు. భవిష్యత్తులో మహిళలు సమాజంలో ధైర్యంగా ఉండేందుకు మరిన్ని ప్రాయోజిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు కొన్నిసార్లు కొందరు మహిళలు తమ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆ మార్గంలో ప్రయాణించాలంటేనే ఎంతో ఇబ్బందిగా, భయంగా ఉంటుందని చెప్పినప్పుడు వీరి కొరకు ఏమైనా చేస్తే బాగుంటుంది అనే ఆలోచన వస్తూ ఉంటుంది. ఆ ఆలోచనని కార్యరూపంలో "మహిళా..మీ కోసం" అనే కార్యక్రమం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ రూప కల్పన చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. మహిళల సంరక్షణార్థం గుంటూరు జిల్లా పోలీసులు ఎంతో కృషి చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. భవిష్యత్తులో పోలీస్ శాఖ తరపున మహిళల రక్షణార్థం మరిన్ని కార్యక్రమాలు చేపట్టి మహిళలకు భరోసా కల్పించాలని కోరారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆవిష్కరణ కోసం నెల రోజుల నుండి ఎంతో శ్రమించామని అన్నారు. గుంటూరు జిల్లాలో మహిళల సంరక్షణ ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రాత్రి సమయంలో ప్రయాణించే మహిళలు ఏవైనా ఇబ్బందులకు గురి అయితే ఆ సమయంలో వారికి ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాం. విద్యాసంస్థల వద్ద విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ బారిన పడకుండా కాపాడటానికి, వారంలో ఒకరోజు విద్యాసంస్థల్లోనే విద్యార్థ విద్యార్థినుల భద్రత గురించి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. మహిళలు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు 97 4641 4641 అనే నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా పోలీసువారి సహాయాన్ని పొందవచ్చు అని ఎస్పీ తెలిపారు. తొలుత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్లు జండా ఊపి మహిళా మీకోసం వాహనాలను ప్రారంభించారు. చివరగా వివిధ రంగాల్లో తమ ప్రతిభ పాటలను చాటి ధైర్యంగా నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లిన మహిళలను శాలువాలు, మెమెంటోలతో గౌరవంగా సత్కరించడం జరిగినది. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు చేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించినారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, మహిళా పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలలు కళాశాల విద్యార్థులు హాజరయినారు.



# రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి : షేక్ మస్తాన్ బి



బొల్లాపల్లి మేజర్ న్యూస్: మండలంలోని పేరూరుపాడు గ్రామంలో గల అంగనవాడి కేంద్రం నందు భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో వెల్లటూరు సెక్టార్ సూపర్వైజర్ షేక్. మస్తాన్ బి ముఖ్యతిగా పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం నాటి పాలకులు చేసిన త్యాగం నాటి నుండి నేటి వరకు రాజ్యాంగంలో పొందుపరిచిన విధివిధానాలనే నేడు పాలన సాగిస్తున్నారని ఆమె తెలిపారు. కులమత రాజకీయాలకతీతంగా రాజకీయ పాలాలు ప్రతి ఒక్కరికి అందాలని తెలిపిన ఆమె అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ప్రతి ఒక్క ఫలాలను లబ్ధిదారులు అందిపుచ్చుకొని ఆనందంగా జీవించాలని ఆమె కోరారు. కిశోర బాలికలు అవగాహన కలిగి ఉండాలని, ఎదుటివారి ప్రవర్తన నడవడికలను గమనించే విధంగా ఉండాలని తెలిపారు. సమస్యలపై సలహాలు సూచనలను అంగన్వాడీ కార్యకర్తల ద్వారా తెలుసుకొని ఆరోగ్య అంతులుగా ఉండాలని, సూచించిన ఆమె లబ్ధిదారులకు వెల్లటూరు సెక్టార్ ప్రజలకు రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పి కుమారి, టీ.ఆది లక్ష్మీకుమారి, కళావతి, ఆయాలు లబ్ధిదారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 2021 తర్వాత ఆగిపోయిన నిధులను పునరుద్ధరించండి

● మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి రాష్ట్రం సిద్ధంగా ఉంది

● కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో: పంచాయతీరాజ్ వ్యవస్థను సమ్మిళితం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి అందాల్సిన నిధులు 2021 నుంచి కొన్ని కారణాలరీత్యా అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రతన్ సింగ్ ని కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయిన పవన్ మంగళవారం రాజీవ్ రతన్ సింగ్ తో భేటీ అయి, పంచాయతీరాజ్ నిధులు, కేంద్ర ప్రోత్సాహకం, సహకారంతోపాటు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రి ముందు ఉంచారు."పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు అవసరమైన భవనాల నిర్మాణం, సిబ్బందికి శిక్షణ, సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ యోజన పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ రూ.215.8 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే ఈ పథకం కింద 2021 సంవత్సరం తర్వాత రాష్ట్రానికి నిధుల విడుదల పూర్తిగా ఆగిపోయింది. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి 40 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, బ్యాక్ లాగ్ నిధులకు సంబంధించిన మ్యాచింగ్ గ్రాంటు రూ.42.26 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ప్రతిపాదించిన నిధుల్లో మొదటి విడతగా రూ.107.90 కోట్లను వెంటనే విడుదల చేయండి. 3 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ, రెండు డీపీఆర్సీ భవనాల నిర్మాణం, 200 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, 500 మారుమూల గ్రామ పంచాయతీలకు కంప్యూటర్ల ఏర్పాటు అవసరం ఉంది. వాటికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి. అలాగే రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఏపీఎస్ఐఆర్డీపీఆర్)కి శాశ్వత భవనం లేదు. దీని నిర్మాణ నిమిత్తం రూ.20 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ● కేంద్రానికి కృతజ్ఞతలు

15వ ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సెప్టెంబరులో మొదటి విడత నిధులుగా రూ.998.74 కోట్లు విడుదల చేయడం సంతోషకరం. రెండో విడత నిధుల కోసం రూ.1052.46 కోట్లను ప్రతిపాదించడం జరిగింది. అలాగే గతంలో వివిధ కారణాలరీత్యా పెండింగ్ టీవీలో ఉండిపోయిన రూ.63.73 కోట్ల నిధులను కూడా రెండో విడత నిధులతో విడుదల చేయాలి"ని కోరారు.